విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 5 అక్టోబరు, 2024. 4 పేజీలు



బూచేపల్లిని కలిసిన పాశం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా ఒంగోలు మినీ స్టేడియం వద్ద వైఎస్ఆర్సిపి నూతన కార్యాలయంలో నేడు అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన శాసనసభ్యులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డికి రాష్ట్ర కృష్ణ బలిజ కార్పొరేషన్ ప్రతినిధి పాశం కొండయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీని బలోపేతం చేయటంలో జిల్లాలో పూర్తిగా సహకరిస్తామని ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డితో మాట్లాడుతూ తెలియజేశారు. జగనన్న బడుగు బలహీన వర్గాలకు అందించిన సంక్షేమ రాజ్యాన్ని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని కృష్ణ బలిజ సంఘం కూడా పనిచేస్తుందని ఈ సందర్భంగా అన్నారు.

యుద్ధప్రాతిపదికన మౌలిక సదుపాయాల కల్పన:మంత్రి నారాయణ

విశాలాంధ్ర,-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లలో డ్రైను కాలువల నిర్మాణం, భూగర్భ డ్రైనేజి పనులను పూర్తి చేసి వర్షపు నీరు నిల్వవుండకుండా చేసే ప్రణాళికతో పాటు, అన్ని పార్కులలో వ్యాయామ, క్రీడా పరికరాలను ఏర్పాటు చేసి పిల్లలందరూ వినియోగించుకునేలా యుద్ధప్రాతిపదికన పనులను పూర్తి చేయనున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి. నారాయణ తెలిపారు. పబ్లిక్ హెల్త్, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ స్థానిక 2,3,4 డివిజన్ల పర్యటనలో పూర్తి కాని డ్రైను కాలువలను గుర్తించామని, నగర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో డ్రైను కాలువలను నిర్మించి భూగర్భ డ్రైను విధానానికి అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. సంగం బ్యారేజీ ద్వారా మంచినీటి సరఫరా నగరంలోని అన్ని ప్రాంతా లకు జరిగేలా అధికారులతో మాట్లాడి 6 నెలల్లో పెద్ద సంఖ్యలో సిబ్బందిని కేటాయించి అన్ని పనులనూ పూర్తి చేయాలని ఆదేశించామని మంత్రి వెల్లడించారు. రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో సూచించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించామని చెప్పారు. స్థానిక 4 వ డివిజన్ అర్బన్ హెల్త్ సెంటర్ సమీపంలోని పార్కును సందర్శించగా పరికరాలు అన్నీ నిరుపయోగంగా ఉన్నాయని గుర్తించామని, నగర వ్యాప్తంగా అన్ని పార్కులను అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తేనున్నామని మంత్రి స్పష్టం చేశారు. రూరల్ ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు నగర పరిధిలో పార్కుల నిర్మాణం కోసం కేటాయించి ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న అన్ని స్థలాలను పరిశీలించి గ్రీన్ కార్పొరేషన్ సంస్థ అధికారుల ఆధ్వర్యంలో చక్కటి ప్రణాళికతో ఒకదాని తర్వాత మరొక పార్కునిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలోని ప్రముఖ వ్యాపారవేత్త మదీనా వాచ్ సంస్థల అధినేత ఇంతియాజ్ ప్రతిపాదన మేరకు గ్రాండ్ ట్రంక్ రోడ్డులోని కొన్ని కూడళ్లలో అవసరమైన మేరకు పచ్చదనం, విద్యుత్ వెలుగులు, ఇతర అభివృద్ధి, సుందరీకరణ పనులను చేపట్టి నిరంతరం పర్యవేక్షించే అభ్యర్థనను స్వాగతిస్తున్నామని మంత్రి అభినందించారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని టిడ్కో గృహాలకు అవసరమైన రోడ్ల నిర్మాణాలను ఎమ్మెల్యే సూచనల మేరకు పూర్తి చేస్తామని మంత్రి ప్రకటించారు. నగర వ్యాప్తంగా అన్ని డివిజనుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కట్టుబడి ఉన్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అనంతరం అన్న క్యాంటీన్ ల నిర్వహణకు విశ్రాంత ఉద్యోగి షేక్ ఖాసీం ప్రతినెలా తన పెన్షన్ నుంచి 5 వేల రూపాయలు విరాళంగా ఇస్తానని ప్రకటించగా మంత్రి నారాయణ అతని సహృదయాన్ని కొనియాడారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, రూరల్ టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వమే నిర్వహించాలి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు :విశాఖఉక్కుపరిశ్రమప్రైవేటీకరణప్రయత్నాలు ఆపాలని 4,290 మంది ఉద్యోగస్తులను తొలగించడంపై మండిపడ్డ సిపిఐ, వ్యవసాయ కార్మికసంఘం. తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వీఆర్సీ అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా కార్యదర్శి నంది పోగు రమణయ్యలు మాట్లాడుతూ బిజెపి అధికారంలో వచ్చినతర్వాత ప్రభుత్వరంగ సంస్థలని ఒక్కొక్కటిగా ప్రైవేటుపరం చేస్తూ వస్తుంది గత కొన్ని ఏళ్ల నుంచివిశాఖ ఉక్కుపరిశ్రమను ప్రైవేటుపరం చేయాలని ప్రయత్నాలు చేస్తుంది. అందులో బాగంగా పరిశ్రమల పనిచేస్తున్నటు వంటి కార్మికులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి వేళ 4,290 మందిని తొలగించడం దారుణం అని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ని రంగంలోకి దించి తిరుమలా లడ్డు వివాదాన్ని తెరపైకి తీసుకొచ్చారు. పవన్ కళ్యాణ్‌కి రాజకీయ అవగాహన లోపంతో కులాలు, మతాలు అని మాట్లాడుతూ ప్రజలను డైవర్షన్ చేసేదానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రశాంతంగా ఉన్నా ఈరాష్ట్రాన్ని కూడా మతాలపేరుతో విభజించాలని చూస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం పవన్ కళ్యాణ్ మాట్లాడాలి విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ కాకుండా ఆపాలితమ నిజాయితీని నిరూపించుకోవాలి. అదేవిధంగా చంద్రబాబు నాయుడు కూడా విశాఖ ఉక్కు పరిశ్రమ పైన విధుల నుంచి తొలగించిన కార్మికుల గురించి మాట్లాడాలి విశాఖ ఉక్కుపరిశ్రమ ప్రైవేటు పరంకాకుండాచూడాలి అదే విధంగా పోరాటానికి ముందుకు రావాలని విశాఖ ఉక్కు పరిశ్రమను అన్ని రాజకీయ పార్టీలు కలిసివచ్చిపోరాటంచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు షానవాజ్, వ్యవసాయ కార్మికసంఘంజిల్లాఉపాధ్యక్షుడు కామేశ్వరరావు,ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, ఇబ్రహీం, షాజహాన్, గయాజ్, రాజేష్, రమేష్, శ్రీనివాసులు, రామచంద్రయ్య, విజయ, లక్ష్మయ్య, రాజశేఖర్, ఎస్దాని, వెంకటేశ్వర్లు, షాజహాన్, షబ్బీర్, గయాజ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు

రైల్వేల అభివృద్ధికి పెద్దపీట వేయండి:ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు :నెల్లూరు జిల్లా పరిధిలో రైల్వేల అభివృద్ధికి కృషి చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, ఇతర ముఖ్య అధికారులను కోరారు. శుక్రవారం విజయవాడలోని ఈటీటీ సెంటర్‌లో రాష్ట్రంలోని ఎంపీలతో దక్షిణమధ్య రైల్వే బోర్డు నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. జిల్లాలో రైల్వే పరంగాఉన్న వివిధ సమస్యలను మీటింగ్ లోప్రస్తావించారు.బిట్రగుంటలో ఉన్న రైల్వే భూములను సద్వినియోగం చేసుకోవాల్సిన ఆవశ్యకతనుఆయనవివరించారు.దక్షిణ మధ్య రైల్వే అధికారులతో ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూనెల్లూరు జిల్లాలో రైల్వేలనుఅభివృద్ధిచేయాల్సిన అవసరంఉందనిస్పష్టంచేశారు ఈసందర్భంగావివిధఅంశాలను జీఎం అరుణ్‌కుమార్ జైన్ దృష్టికి తీసుకువెళ్లారు. బిట్రగుంట రైల్వేస్టేషన్‌పరిధిలో దాదాపు 700 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నరైల్వేసెంటర్‌కు సంబంధించి ప్రస్తుతం 400 ఎకరాల భూమి అభివృద్ధి కోసం ఖాళీగా ఉందన్నారు. అదే విధంగా జాతీయ రహదారి-16కి ఆనుకుని ఉన్న బిట్రగుంటలో అభివృద్ధికి చాలా అవకాశం ఉందన్నారు. ఇక్కడ రైల్వే ప్రాజెక్టులు తీసుకువస్తే ఎంతో మేలని చెప్పారు.కృష్ణపట్నం ఓడరేవు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ రామాయపట్నం ఓడరేవులు బిట్రగుంట నుంచి కేవలం20-45కి.మీ.లదూరంలోఉన్నాయని జీఎంకి వివరించారు. ఇక్కడ కార్యాలయ భవనాలు,రైల్వే క్వార్టర్స్, మెయిం టెనెన్స్ డిపో, తగినంత నీటి సరఫరా, మెడికల్ రిలీఫ్ వ్యాన్, ఆఫీసర్స్ రెస్ట్ హౌస్‌లు, డ్రైవర్లు,గార్డుల కోసం రన్నింగ్ రూమ్‌లు, రైల్వే హెల్త్ యూనిట్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులపై ఎంపీ వేమిరెడ్డి జీఎంకు వివరించారు. 2022లోమంజూరైన పనులు ఆలా ఆలస్యంగా జరుగు తున్నాయని, పనులు త్వరగా పూర్తి చేసేలా సదరు కాంట్రాక్టర్‌కు తగిన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. పనులు పూర్తయితే ప్రయాణికులకు ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు. దాంతోపాటు నెల్లూరు పరిధిలో రైల్వే హాస్పిటల్ ఏర్పాటుపై పరిశీలించాలని సూచించారు. నెల్లూరు పశ్చిమ ప్రాంతానికి ఎంతో ముఖ్యమైన నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే లైన్ స్థితి గతులపై ప్రస్తావించారు. భూసేకరణ ఆలస్యంగా జరుగుతోందని, దాన్ని వేవంతం చేసి త్వరితగతిన నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైన్‌ను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అలాగే విజయవాడ-గూడూరు మధ్యఏర్పాటు చేస్తున్నమూడో లైన్ పనుల్లో వేగం పెంచాల్సిన అవసరాన్ని వివరించారు. అదేవిధంగా కోవూరు నియోజకవర్గంలో ఉన్న పడుగుపాడు రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిగత 8నెలలుగా మూసివేయబడిందని ,దాంతో ప్రయాణికులు ఫ్లాట్‌ఫాంలు మారేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే దాన్ని బాగుచేసి తిరిగి ప్రారంభించాల్సి ఉందన్నారు. రైల్వేస్టేషన్‌లో తాగునీటి సమస్య, మరుగుదొడ్ల సమస్య వేధిస్తోందని, వీటిని వెంటనే పరిష్కరించి ప్రయాణికుల అవస్థలు తొలగించాలని కోరారు. దాంతోపాటు అల్లూరు రోడ్డు, పడుగుపాడు, వెంకటేశ్వర పాలెం,తెట్టు-ఉలవపాడు,కొండాయపాలెం,వేదాయపాలెం వంటి రైల్వే క్రాసింగ్‌ల వద్ద ఆర్వోబీ, ఆర్‌యూబీలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. జిల్లా పరిధిలో పలు ముఖ్య స్టేషన్లలో ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్‌కు సంబంధించి సమస్యలను ఎంపీజీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఉలవపాడులో కృష్ణా ఎక్స్‌ప్రెస్, బిట్రగుంటలో విక్రమసింహపురి ఇంటర్‌సిటీఎక్స్‌ప్రెస్,గూడూరులో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని కోరారు. వీటన్నింటిపై సానుకూలంగా స్పందించిన జీఎం జిల్లాలో రైల్వే సమస్యల పరిష్కారానికి తప్పకుండా పనిచేస్తామని అన్నారు. ప్రతి రైల్వే క్రాసింగ్ వద్ద తప్పకుండా ఆర్‌వోబీ లేదా ఆర్‌యూబీ లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

నూతన ఆర్డీవో బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-కావలి: సాధారణ బదిలీలలో కావలిలో నూతనంగా ఆర్డీవో వంశీకృష్ణ బాధ్యతలు స్వీకరించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని

అమలు చేయాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఎన్నికల్లో టిడిపి కూటమి వాగ్దానం ప్రకారం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుతూ శుక్రవారం నాడు కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద సిపిఎం కందుకూరు నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. అనంతరం సబ్ కలెక్టర్ పూజ కు వినతి పత్రం యిచ్చారు ఈ సందర్భంగా సిపిఎం కందుకూరు నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుక అందుబాటులో లేక భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారని, ఇల్లు కట్టాలంటే పేదలు రెండున్నర వెయ్యి నుంచి మూడున్నర వెయ్యి వరకు ట్రాక్టర్ ఇసుకకు ఖర్చు చేయాల్సి వస్తుందని, ఆ ఖర్చును భరించలేక కొత్త ఇండ్ల నిర్మాణాలన్నీ ఆపివేశారని అన్నారు. ఇసుక విధానంలో గత ప్రభుత్వానికి, ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి తేడా లేదని విమర్శించారు. నేటి నుండి ఇసుక బుకింగ్ ఆన్‌లైన్ విధానం ప్రవేశపెట్టినా ఆచరణలో పేదలకు ఇసుక అందట్లేదన్నారు. ప్రజలందరికీ ఇసుక అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గినా మన దేశంలో పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు తగ్గలేదని అన్నారు. క్రిమినల్ చట్టాలలో మార్పులు తెచ్చి ఉద్యమకారులు, ప్రతిపక్షాలపై నిర్బంధం పూనుకుంటున్నారని, ఈ విధానాలపై ప్రజలంతా చైతన్యమై అర్థం చేసుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన అనంతరం సిపిఎం నాయకులు ఇసుక సమస్యపై సబ్ కలెక్టర్ పూజాతో చర్చించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడి ఉచిత ఇసుక వచ్చే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ ధర్నాలో సిపిఎంగుడ్లూరు, ఉలవ పాడు, కందుకూరు మండల కార్యదర్శులు జి వెంకటేశ్వర్లు, జీవీబీ కుమార్, ఎస్ ఏ గౌస్ బాషా పాల్గొని మాట్లాడారు. ఈ ధర్నాలో సిపిఎం కందుకూరు పట్టణ నాయకులు టి వెంకటరావు, ఎస్ కే మల్లిక, ఎం పద్మ, గుడ్లూరు మండల నాయకులు దామా.కృష్ణయ్య, నేలటూరి తిరుపాలు, నాగేశ్వరరావు, రాపూరి మాల్యాద్రి, లింగసముద్రం మండల నాయకులు పొందూరి కొండమ్మ, మస్సం మాల్యాద్రి, ఉలవపాడు మండల నాయకులు చేవూరి లోకేష్, వలేటి వారి పాలెం మండల నాయకులు దువ్వూరి జాన్, ఎం సుభాను పాల్గొన్నారు.

ఉపాధి హామీ సిబ్బంది సమావేశం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరులోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి ఏపిఓ సుబ్బారాయుడు అధ్వార్యంలో శుక్రవారంజరిగిన సమావేశ హాలులో టిఏలు, బిఎ ఫ్ టిలు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏపిడి శంకర్ నారాయణ పాల్గొన్న సమావేశంలో ఏపిడి శంకర్ నారాయణ మాట్లాడుతూ లేబర్ ను పెంచాలని, కొత్త పనులను కంప్లీట్ చెయ్యాలని ఉద్యాన పంటలు చెసుకోనేవారుంటే నమోదు చేసుకోవాలని, పలు విషయాలను సమావేశంలో తెలియ జెయడం జరిగింది.

అటవీశాఖ అధికారులకు ఘన వీడ్కోలు

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు రేంజ్ అటవీశాఖ సెక్షన్ అధికా రులు ఇద్దరు బదిలీ . వారి స్థానంలో ఇద్దరు చేరిక బదిలీపై వేళుతున్న రెంజ్ సేక్షన్ అధికారులకు మానం శ్రీనివాసులు, వేంకటేశ్వర్లుకు రాపూరు రేంజ్ అటవీశాఖ అధికారి పందిళ్ళ రవీంద్ర బాబు అధ్వర్యంలో సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్లు మస్తానయ్య, ఖాజరసూల్, బాలాజి సెక్షన్ అధికారులు వరప్రసాద్ మరియు బీట్ అధికారులు పాల్గొన్నారు.

హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్యేకి వినతి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కొండముడుసు పాలెం సమీపంలో నిర్మాణంలో ఉన్న హైవేపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించేలా హైవే అథారిటీస్కు సూచించాలని శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి తెదేపా నాయకులు పొడపాటి మహేష్ సోమనేని కొండలరావు వినతి పత్రం అందజేశారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని, లేనియెడల పలు ప్రమాదాలకు హైవే నెలవుగా మారే అవకాశం ఉన్నదని ఆయన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి వివరించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు

తారుడబ్బాల దొంగలు అరెస్ట్

విశాలాంధ్ర-కావలి :కావలి రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ. రాజేశ్వరరావు పర్యవేక్షణలో కావలి రూరల్ ఎయిన .తిరుమల రెడ్డి వారి సిబ్బందితో కలిసి కావలి మండలం ,రుద్రకోట గ్రామ సమీపంలో కావలి గ్రాండ్ డాబా దగ్గర 16 ప్రక్కన గల తారు మిక్స్ ప్లాంట్ లో ఉన్న తారు డబ్బాలు దొంగిలించిన కేసులో ముద్దాయిలును కావలి మండలం, గౌరవరం సమీపములో పల్నాడు జిల్లా, యడ్లపాడు మండలము,సోలస గ్రామానికీ చెందిన తిరుపతి శివయ్య, తిరుపతి హరికృష్ణ అను ముద్దాయిలును పట్టుకొని వారి వద్ద నుండి 1,50,000/-లు విలువ గల తారు డబ్బాలను స్వాధీనం చేసుకొని, ముద్దాయిలను జైలుకు పంపడం జరిగింది.

గాయత్రీదేవి అవతారంలో రాపూరమ్మ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి గాయత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాపూరు గ్రామదేవత రాపూరు అమ్మ దేవాలయంలో రాపూరమ్మ గాయత్రి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పోతుకొండ అంకళమ్మతల్లి భక్తులకు దర్శనం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని వేపినాపి సమీపంలోని పోతుకొండ పై వెలసి యున్న శ్రీ అంకాళమ్మ తల్లి 14 వ శరన్నవ రాత్రి మహోత్సవాల్లో ధర్మకర్తలైన పాప కన్ను కుటుంబ సభ్యులు పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో మొదటి రోజు కలశ స్థాపన తో ప్రారంభించడం జరిగింది గురువారం అంకాళమ్మ అవతారం లో భక్తులకు దర్శిమిచ్చారు.రెండవ రోజు శుక్రవారం శ్రీ బాలాత్రిపుర అలంకారములో భక్తులకుదర్శమిచ్చా రు.ఈ సందర్భంగా ధర్మకర్తలైన పాప కన్ను కుటుంబసభ్యులు పాప కన్ను వేణుగోపాల్ రెడ్డి అద్వార్యాన దశరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. వచ్చిన భక్తులకు ధర్మకర్తలైన పాపకన్ను కుటుంబ సభ్యులు అన్ని సౌకర్యాలు కల్పించారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

सेन्ट्रल बैंक ऑफ़ इंडिया
Central Bank of India

SAM బ్రాంచ్: బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్, హైదరాబాద్ జిల్లా
PIN:500017 Mob : 9909968477 /6304903756 E-mail: dgmhyde5133@centralbank.co.in , samhyde5133@centralbank.co.in

అనుబంధం-4-ఏ (రూల్ 8(6)కు నియమం చూడండి)
30.10.2024న స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటర్)కు తాకట్టుపెట్టిన/చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని, ఎస్ఏఎం బ్రాంచ్, హైదరాబాద్, తెలంగాణ యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకోబడినవి, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు హామీదారు(ల) నుండి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటర్) బకాయిలు దానిపై వడ్డీ &ఖర్చులతో 30.10.2024 నాటికి రూ.**52,58,10,958.00 (రూపాయలు యాభైరెండు కోట్ల యాభైఎనిమిది లక్షల పదివేల తొమ్మిది వందల యాభై ఎనిమిది మాత్రమే)** మరియు డిమాండ్ నోటీసు తేది: **11.09.2018** నాటికి రూ.**23,64,63,713/- (రూపాయలు ఇరవైమూడు కోట్ల అరవైనాలుగు లక్షల అరవై మూడువేల ఏడువందల పదమూడు)** బకాయిలు రికవరీ కొరకు **30.10.2024**న ఆన్‌లైన్ వెబ్‌పోర్టల్: https://ebkray.in ద్వారా "ఎక్కడ ఏలా ఉన్నది మరియు అక్కడ అలాగే ప్రతిపాదిక" విక్రయించబడును.

ఖాతా/ రుణగ్రహీత/ హామీదారు/ తాకట్టుదారు పేరు మరియు చిరునామా	విక్రయించుటకు ఉద్దేశిస్తున్న తాకట్టుపెట్టిన ఆస్తి యొక్క వివరాలు
ఆస్తి నెం.1 : (ఏ) మెసర్స్ శ్రీ లక్ష్మి గోవర్ధన రైస్ ఇండస్ట్రీ, మేనేజింగ్ పార్ట్‌నర్స్ : 1) వల్లమూడి వినోద్ కుమార్ తండ్రి వల్లమూడి వెంకయ్య 2) శ్రీమతి వల్లమూడి సుజిత భర్త వల్లమూడి వినోద్ కుమార్ నివాసం: 27-7-587, సరస్వతి నగర్, మోడ్రన్ స్కూల్ ఎదురుగా, నెల్లూరు-524002 3) శ్రీ.కొమ్మి ధర్మయ్య తండ్రి శ్రీ.కొమ్మి పెంచల్ నాయుడు 4) శ్రీమతి కొమ్మి సునీత భర్త కొమ్మి ధర్మయ్య, నివాసం: ఇ.నెం.27/03/1116-1117, ఫ్లాట్ నెం.203, శ్రీ శ్రీనివాస టవర్, మోడ్రన్ స్కూల్ ఎదురుగా, నెల్లూరు-524002	ఫ్యాక్టరీ భూమి మరియు బిల్డింగ్, పట్టా నెం.110, సర్వే నెం.233/ఏ ఎక 2.273 ఎకరాలు (2.50 ఎకరాలు), బోతపాలెం రోడ్, నాగంబపురం పంచాయతీ, బుచ్చిరెడ్డి పాలెం మండలం, బ్యాంకుకు ఈక్విటబుల్ తనఖా కింద. సరిహద్దులు: ఉత్తరం: ఎస్.శ్రీనివాసలు భూమి, దక్షిణం: పుట్ట లక్ష్మీకాంతమ్మ భూమి, తూర్పు: పైడలలిత భారతి విక్రయించిన కపంకుల విజయ భూమి, పడమర: బొంతపాలెం రోడ్డు.
(బి) ఖాళీ భూమి (వ్యవసాయేతర) రుణగ్రహీతలు: 1) శ్రీ వల్లమూడి వినోద్ కుమార్ తండ్రి వెంకయ్య, నివాసం: ఇ.నెం.27-7-587, సరస్వతి నగర్, మోడ్రన్ స్కూల్ ఎదురుగా, నెల్లూరు-524002. (సి) ఖాళీ భూమి (వ్యవసాయేతర) 2) శ్రీ వి.మాధవ్ రావు తండ్రి వీరపల్లి వెంకటేశ్వరులు, నివాసం: ఇ.నెం.27-7-587, సరస్వతి నగర్, మోడ్రన్ స్కూల్ ఎదురుగా, నెల్లూరుకు సంబంధించిన ఖాళీ, వ్యవసాయేతర భూమి (వ్యవసాయ భూమి మార్పిడి)	పట్టా నెం.110, సర్వే నెం.233/ఏ, మెసర్స్ శ్రీ లక్ష్మీ గోవర్ధన రైస్ ఇండస్ట్రీ వెనుక వైపు, బోతపాలెం రోడ్, నాగంబపురం పంచాయతీ, బుచ్చిరెడ్డిపాలెం మండలం, ఎక 0.75 సెంట్ల విస్తీర్ణపు భూమి బ్యాంకుకి సమానమైన తనఖా కింద. సరిహద్దులు: ఉత్తరం: ఎస్.శ్రీనివాసులు భూమి, దక్షిణం: పుట్ట లక్ష్మీకాంతమ్మ భూమి, తూర్పు: సీలింగ్ భూమి, పడమర: పైడలలిత భారతి విక్రయించిన శ్రీ లక్ష్మీ గోవర్ధన రైస్ ఇండస్ట్రీ భూమి. పట్టా నెం.110, సర్వే నెం.233/ఏ, మెసర్స్ శ్రీ లక్ష్మీ గోవర్ధన రైస్ ఇండస్ట్రీ వెనుక వైపు, బోతాపాలెం రోడ్, నాగంబపురం పంచాయతీ, బుచ్చిరెడ్డిపాలెం మండలం,ఎక 0.75 సెంట్ల విస్తీర్ణపు భూమి బ్యాంకుకి సమానమైన తనఖా కింద. సరిహద్దులు: ఉత్తరం: ఎస్.శ్రీనివాసులు భూమి.

ఆస్తి ఐటం నెం.	రిజర్వు ధర:	ఈఎండి	ఈఎండి & పత్రాలు సమర్పించుటక చివరి తేది	బిడ్ పెంపుదల మొత్తం	ఆస్తులను తనిఖీచేయు తేది
1 (A,B,C)	Rs.30900000/-	Rs.3090000/-	29.10.2024 before4.00 PM	Rs. 50,000/-	29.10.2024 between 11.00AM and 04.00 PM
వేలం తేది& సమయం	30.10.2024న ఉ.10.00గం.ల నుండి మ.2.00గం.లవరకు వేలం ముగింపుకి ముందు చివరి ఐదు నిమిషాల్లో బిడ్ చేయబడితే ప్రతి 5 నిమిషాల చొప్పున ఇ-వేలం ముగింపు సమయం పొడగించబడును.				
చెల్లింపు విధానం:	ఖాతా నెం.3774093197, ఖాతా పేరు: ఎస్ఏఎం హైదరాబాద్ అడ్జస్ట్‌మెంట్ అకౌంట్, సిబిఐ, హైదరాబాద్ రీజియన్, ఐఎఫ్ఎస్‌సి కోడ్: ఐబిఐఎన్0280808 యొక్క క్రెడిట్‌కు ఆర్టీజిఎస్/ ఎన్ఇఎఫ్‌టి/ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా లేదా హైదరాబాద్ వారి పేరున చెల్లునట్లుగా అథారైజ్డ్ ఆఫీసర్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ రీజియన్ వారిపేరున డిమాండ్ డ్రాఫ్ట్/ పే ఆర్డర్ రూపంలో.				

ఖాతా/ రుణగ్రహీత/ హామీదారు/ తాకట్టుదారు పేరు మరియు చిరునామా	విక్రయించుటకు ఉద్దేశిస్తున్న తాకట్టుపెట్టిన ఆస్తి యొక్క వివరాలు
ఆస్తి :2: రుణగ్రహీత: శ్రీమతి కొమ్మి సునీత భర్త శ్రీ.కొమ్మి ధర్మయ్య, నివాసం: ఇ.నెం.27/03/1116-1117, ఫ్లాట్ నెం 203, శ్రీ శ్రీనివాస టవర్, మోదరన్ స్కూల్ ఎదురుగా, నెల్లూరు-524002 మరియు శ్రీమతి యెడ్లపల్లి ప్రమీల భర్త శేషయ్య నాయుడు, నివాసం: 27-2-1122, బాలాజీ నగర్, నెల్లూరు-524002.	సర్వే నెం.385-ఏ2, 385-ఏ3, ప్లాట్ నెం.2, డోర్ నెం.1/606 దగ్గర, హనుమాన్ జంక్షన్, కుసుమాల్ హరిజన వాడ, నెల్లూరు బిట్-2, నెల్లూరు జిల్లాలోని శ్రీమతి కె.సునిత మరియు వై.ప్రమీలకు చెందిన గ్రౌండ్ ఫ్లోర్ ఏసి షీట్ బిల్డింగ్. పై పేర్కొన్న ప్లాట్ నెం.2 కలిగిన 21 అంకనాలు మరియు 27 చ.అ.లు లేదా 171 చ.గజాల విస్తీర్ణం. బ్యాంకుకు ఈక్విటబుల్ తాకట్టులోఉంది: ఉత్తరం: బొల్లెపల్లె ప్రసాద్ ప్లాట్ నెం.1 ఈ దిశలో కొలతలు 36-00, దక్షిణం: ప్లాట్ నెం.3 ఈ దిశలో కొలతలు 41'-00", తూర్పు: ప్లాట్ నెం.9 ఈ దిశలో కొలతలు 41-00, పడమర: రోడ్డు ఈ దిశలో కొలతలు: 40-00".

ఆస్తి ఐటం నెం.	రిజర్వు ధర:	ఈఎండి	ఈఎండి & పత్రాలు సమర్పించుటక చివరి తేది	బిడ్ పెంపుదల మొత్తం	ఆస్తులను తనిఖీచేయు తేది
2	Rs.3100000/-	Rs.310000/-	29.10.2024 before 4.00 PM	Rs. 50,000/-	29.10.2024 between 11.00AM and 04.00 PM
వేలం తేది& సమయం	30.10.2024న మ.2.00గం.ల నుండి సా.4.00గం.లవరకు వేలం ముగింపుకి ముందు చివరి ఐదు నిమిషాల్లో బిడ్ చేయబడితే ప్రతి 5 నిమిషాల చొప్పున ఇ-వేలం ముగింపు సమయం పొడగించబడును.				
చెల్లింపు విధానం:	ఖాతా నెం.3774093197, ఖాతా పేరు: ఎస్ఏఎం హైదరాబాద్ అడ్జస్ట్‌మెంట్ అకౌంట్, సిబిఐ, హైదరాబాద్ రీజియన్, ఐఎఫ్ఎస్‌సి కోడ్: ఐబిఐఎన్0280808 యొక్క క్రెడిట్‌కు ఆర్టీజిఎస్/ ఎన్ఇఎఫ్‌టి/ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా లేదా హైదరాబాద్ వారి పేరున చెల్లునట్లుగా అథారైజ్డ్ ఆఫీసర్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ రీజియన్ వారిపేరున డిమాండ్ డ్రాఫ్ట్/ పే ఆర్డర్ రూపంలో.				

ఆస్తి-1 కొరకు ఇ-వేలం అనునది https://www.ebkray.in/auction-psb/ ద్వారా 30.10.2024న ఉ.10.00గం.లనుండి మ.2.00గం.లు మరియు ఆస్తి-2: కొరకు 30.10.2024న మ.2.00గం.ల నుండి సా.4.00గం.లు 5 నిమిషాల ఆటో పొడగింపులతో. తనిఖీచేయు తేది& సమయం: 29.10.2024న ఉ.11.00గం.ల నుండి సా.4.00గం.లు మరియు ఈఎండి డిపాజిట్‌కు చివరి తేది: 29.10.2024న సా.4.00గం.ల వరకు.
తదుపరి వివరాలు, ప్రాసెస్ కంప్లియన్స్ మరియు నియమ & నిబంధనల డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి దర్శించండి: ఎ) https://centralbankofindia.co.in, బి) మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ అడ్రస్: https://www.ebkray.in, బిడ్డరుదారులు https://www.ebkray.in ను దర్శించండి అందులో బిడ్డరుదారులకు గైడ్‌లైన్స్ లభించును. లాగిన్ ఐడి &పాస్‌వర్డ్‌ను రూపొందించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రాసెస్ పై శిక్షణ ఇవ్వడంలో సహాయం అవసరమయ్యే ఆసక్తిగల బిడ్డరుదారు వారి సంప్రదించు నెంబరుపై https://www.ebkray.in వారిని సంప్రదించండి లేదా psba@psballiance.com కు ఇమెయిల్ చేయండి. వెబ్ పోర్టల్: https://www.ebkray.in/eauction-psb/ andwww.centralbankofindia.co.inలో అందుబాటులో ఉన్న సేల్ నోటీసు, ఇ-వేలపు నియమ& నిబంధనలు, ఇ-వేలం కార్యాచరణ భాగాన్ని సరిగ్గా చదవాలని వారి బిడ్‌లను సమర్పించే ముందు ఇ-వేలంలో పాల్గొనే ఉద్దేశించిన బిడ్డరుదారులకు సూచించడమైనది మరియు వాటిని ఖచ్చితంగా అనుసరించండి.
ఇ-వేలం ప్రక్రియకు ముందు లేదా సమయంలో ఏదైనా ఇబ్బంది లేదా సహాయం అవసరమైతే వారు ఇ-ఆక్షన్ సర్వీస్ ప్రొవైడర్ (https://www.ebkray.in/eauction-psb/) యొక్క అధీకృత ప్రతినిధిని సంప్రదించవచ్చు.
గమనిక: ఆసక్తిగల బిడ్డరుదారులు ఆస్తుల వివరాలను నిర్ధారించడం కోసం మరియు ఆస్తుల తనిఖీ కోసం బ్రాంచ్ మేనేజర్, చీఫ్ మేనేజర్, ఎస్ఏఎం బ్రాంచ్, బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్, పిన్‌కోడ్-500017, హైదరాబాద్ జిల్లా, మొబైల్ నెం.9321634087, ఇ-మెయిల్: dgmhyde5133@centralbank.co.in మరియు samhyde5133 @centralbank.co.in వారిని సంప్రదించవచ్చు.

తేది: 04-10-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చెరువులకు కండ లేరు జలాలు అందించాలి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని చెరువులకు ఎత్తిపోతల పథకం ద్వారా మండలంలోని కండలేరు జలాలను అందించాలని తెలుగు గంగ ఎస్సికి బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని పలు గ్రామాలకు సాగునీటి సౌకర్యం లేదు. శెట్టిగుంట చెరువు, కొండ చెరువు, సైదాదుపల్లి చెరువు, బొజ్జన పల్లి చెరువులకు ఎత్తిపోతల పథకం ద్వారా నీటి సౌకర్యం కల్పించాలని మండలంలోని రైతాంగం నిమ్మసాగు మీద ఆధారపడి జీవిస్తున్నారు. వర్షాలు ఆధారంగా వీరు తమ పంట సాగు చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితులలో నిమ్మ చెట్లు ఎండి పోతున్నాయి. అందువలన కండ లేరు జలాలు తప్పని సరిగా రాపూరు మండలంలోని గ్రామాలకు అందించాలని బిజెపి డిమాండ్ చేస్తుంది.

మనుబోలు ఎంపీడీవోగా జలజాక్షి

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు నూతన ఎంపీడీవో గా జల సాక్షి నియమితులయ్యారు. ఈ సందర్బంగా శుక్రవారం ఆమె బాధ్యత స్వీకరించారు. ఆమె ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం ఎంపీడీవోగా పని చేస్తూ మనుబోలుకు బదిలీ అయ్యారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన వెంకటేశ్వర్లు దగదర్తి మండలానికి బదిలీ అయ్యారు. ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలంలో ఎంపీడీవోగా పని చేస్తూ ఇక్కడకు బదిలీ అయినట్టు ఆమె స్థానిక విలేకరులకు తెలిపారు. అదేవిధంగా ప్రజలకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కార్యక్రమాలకు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. అంతే కాకుండా మండల వ్యాప్తంగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మండల ప్రజలు నాయకులు సహకరించాలని కోరారు.

ఎంపీడీవోగా నాగమణి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-ముత్తుకూరు: ముత్తుకూరు ఎంపీడీవోగా నాగమణి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా మర్రిపాడు ఎంపీడీవోగా పనిచేస్తున్న ఆమె ముత్తుకూరు ఎంపీడీవోగా బదిలీ అయ్యారు. అలాగే ముత్తుకూరు ఎంపీడీవో పనిచేస్తున్న ప్రత్యూష కలిగిరి ఎంపీడీవో గా బదిలీపై వెళ్లారు. అలాగే మండల పరిషత్ పరిపాలనాధికారి లక్ష్మణ కుమార్ గురువారం సాయంత్రం బదిలీపై రిలీవ్ అయ్యి తోటపల్లి గూడూరు మండల పరిషత్ పరిపాలన అధికారిగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో నాగమణి ఈవోపీఆర్డి హేమంత్ కుమార్, పంటపాలెం, పిడతా పోలూరు, నేలటూరు పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

బ్లాక్ మార్కెట్‌లో ఇసుకను తరలిస్తున్నారు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ఇసుకను తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గాంధీ బొమ్మ సెంటర్ నుండి ర్యాలీ అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టిన సిపిఎం నెల్లూరు నగర కమిటీ గాంధీ బొమ్మ నుండి భవన నిర్మాణ కార్మికులు పని ముట్లతో కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. ఎ ఈ కార్యక్రమంలో సిపిఎంనగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, మూలంప్రసాద్, చిరంజీవి, చెంగయ్య,కత్తి పద్మ,అత్తిమూరి శ్రీనివాసులు,కె పెంచలయ్య పాల్గొన్నారు.

లీడ్ క్యాప్ చైర్మన్‌ను కలిసిన మోషే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ గా పిల్లి మాణిక్యరావు తాడేపల్లి లోని లిడ్ క్యాప్ ఆఫీసు నందు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టిన శుభసందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందించిన అనంతరం శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు.

అక్రమంగా తొలగించిన ఆశ వర్కర్‌ను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : కలిగిరి మండలం, రావులకొల్లు గ్రామ ఆశా వర్కర్ పందిటి విజయమ్మని ని రాజకీయ కక్ష సాధింపులతోఆ గ్రామ అధికార పార్టీసర్పంచ్అక్రమంగాతొలగించే విధంగా, అధికారులు పై ఒత్తిడి తెచ్చి, ఉద్యోగం నుండి తొలగించడాన్ని నిరసిస్తూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం రిలేదీక్షలు ప్రారంభించారు. ఈ రిలే దీక్షలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. అజయ్ కుమార్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్కె రెహానా బేగం లు ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దళిత మహిళ అయినా రావులకొల్లు ఆశ వర్కర్ పందిటి విజయమ్మ ఎటువంటి ఆరోపణలు లేకుండా గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నది. కేవలం ప్రభుత్వం మారిన తర్వాత, తెలుగుదేశం సర్పంచి రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగా ఈమెను వేధిస్తూ, అధికారుల మీద ఒత్తిడి తీసుకునివచ్చి అక్రమంగా తొలగించడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యేని, జిల్లాకలెక్టర్ని కలిసి జరిగిన విషయం చెప్పినా ఆమెకు న్యాయం చేయలేదు. గత రెండు నెలల నుండి దళిత బడుగుబలహీన వర్గాలకు చెందిన ఆశ వర్కర్స్ ఆందోళన చేస్తా ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లాలో ఉన్న మంత్రులు ఈ సమస్యను పరిష్కరించకుండా మరింత జటిలం చేస్తున్నారు. ఒక దళిత మహిళ మీద ఇంత కక్ష సాధింపు చర్యలు అధికార పార్టీ పాల్పడితే అది కూటమి ప్రభుత్వానికే నష్టం. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు, మంత్రులు స్పందించి ఆశా వర్కర్ ని విధుల్లోకి తీసుకునేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.విజయలక్ష్మి, దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, జిల్లా కోశాధికారి మధుసూదన, ఆశా వర్కర్స్యూనియన్ నాయకులు మేరీ,గౌసియా,ఉష,రేణుక,ఆదిలక్ష్మి, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంకమ్మ తల్లికి స్వర్ణాభరణాలను అందజేసిన దాతలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ పునః నిర్మాణంలో భాగంగా మాజీ మంత్రివర్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సంకల్పంతో భక్తులు, దాతల సహకారంతో శ్రీ అంకమ్మ తల్లికి రూ. 35 లక్షలు విలువైన బంగారు తాపడంతో రూపొందించిన స్వర్ణ కిరీటం, స్వర్ణ మకరతోరణం, స్వర్ణ పద్మపీఠం తదితర స్వర్ణాభరణాలను శుక్రవారం ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణవేణికి ఆలయ పునః నిర్మాణ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తల్లపనేని వెంకటేశ్వర్లు, పిడికిటి వెంకటేశ్వర్లు, ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి, మంచిరాజు మురళి మోహన్, గాండ్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక హామీని అమలు చేయాలి

విశాలాంధ్ర - దగదర్తి : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక అందిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం దగదర్తి తహసిల్దార్ లక్ష్మీ నారాయణ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గోపసాని రమేష్ మాట్లాడుతూ ట్రాక్టర్ ఇసుక రూ.5,000 నుంచి 6,000 ధర పలుకుతుందని, అదేవిధంగా టిప్పర్ ఇసుక 30,000 నుంచి 40 వేల ధర పలుకుతుందని తెలిపారు. సామాన్య పౌరుడు ఇల్లు కట్టుకోలేక అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు దీంతో భవన నిర్మాణ కార్మికులు పని లేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఉచిత ఇసుక ఇస్తామని ప్రకటించిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత ఇసుక మాట మర్చిపోయారని విమర్శించారు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని. విద్యుత్తు ఇంధన సర్దుబాటు చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓ.సుధాకర్, పెరికల మాల్యాద్రి, మంద మహేష్, చల్ల మాలాద్రి, గోపీచంద్, మధు, గొల్లపల్లి వెంకట రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల నివారణపై అవగాహన

విశాలాంధ్ర- కలువాయి : డయేరియా మలేరియా డెంగ్యూ మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన కళాజాత వారు శుక్రవారం రోజు కలువాయి మండలం ఉయ్యాల పల్లి గ్రామ పంచాయతీ నందు రామాలయం సెంటర్లో గ్రామ సర్పంచ్ పరదేశి, మరియు పంచాయతీ సెక్రెటరీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జానపద కళావేదిక చక్రపాణి కళాబృందంచే సీజనల్ వ్యాధులపై అవగాహన కళాజాత ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించారు. నీళ్లతో వచ్చే రోగాల గురించి, దోమల వల్ల వచ్చే జబ్బుల గురించి, పరిసరాల పరిశుభ్రత, మరియు పర్యావరణం అంశాలపై ఆట మాట పాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

విద్యార్థులకు సబ్బులు పేస్టులు పంపిణీ

విశాలాంధ్ర-కావలి : బాలికలు విద్యాబుద్ధులు నేర్చుకుని ఎదగాలని చిన్నారులకు సబ్బులు పేస్టులు బ్రష్షుఉచితంగా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ ఎస్ శ్రీనివాసులు అందజేశారు పట్టణంలోని శాంతినగర్ లోని జేమ్స్ చిల్డ్రన్స్ హోమ్ను శ్రీనివాసులు సందర్శించి బాలికల హోమ్కు బాలికలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఎదగటానికి తన వంతు ఉచితంగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మరో అతిథి కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి మాట్లాడుతూ అనాథ బిడ్డలు చదువుకునే ఇలాంటి హోమ్లను ప్రతి ఒక్కరూ సందర్శించి ఆ చిన్నారులకు విద్యాబుద్ధులు అందించడానికి తన వంతు కృషి చేయాలని పౌర సంస్థలకు విజ్ఞప్తి చేసినారు ఈ కార్యక్రమంలో ప్రగతి గ్రామీణ బ్యాంక్ మాజీ మేనేజర్ సాంబ శివరావు తనుజ మెరిసి చిల్డ్రన్స్ నిర్వాహకులు మార్క్ ఎక్సైజ్ సిబ్బంది బాలికలు పాల్గొన్నారు.

బిర్యానీ ప్యాకెట్లు పంపిణి

విశాలాంధ్ర-కావలి :సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణం నివాసులైన కసుకుర్తి.ప్రసాద రావు 6వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు కసుకుర్తి. మధుబాబు ,సౌందర్ రాజన్ సహకారంతో కావలి పట్టణం పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన ప్రాంతంలో 80 మందికి ఎగ్ బిర్యానీ ప్యాకెట్లు వితరణ చేయడం జరిగింది.

ఇసుక లేక పూట గడవని కార్మికులు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: ఇసుక అందుబాటులో లేకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు పస్తులతో గడుపుతున్నారని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి గోపాల్ అన్నారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఉచిత ఇసుక కోసం జరిగిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్న తన ఎన్నికల వాగ్దానాలు ఇచ్చిన ఉచిత ఇసుక హామీని నేటికీ అమలు చేయలేదన్నారు. ఇసుక అందుబాటులో లేకపోవడంతో భవనిర్మాణరంగం కుంటుపడిందని దీనిపై ఆధారపడి జీవిస్తున్న 2,50,000 కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. గత ప్రభుత్వం విధానాలనే ఈ కూటం ప్రభుత్వం కూడా అవలంబించడం విచారకరమన్నారు. గత ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ నిధి కార్మికుల సంక్షేమం కోసం పాటుపడాల్సిన ప్రభుత్వం వారి నిర్లక్ష్యం చేసింది. కార్మికులకు రావలసిన కొన్ని వేల కేసులు క్లైములు పెండింగ్లో ఉన్నాయని అవి వెంటనే ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉచిత ఇసుకను భవనిర్మాణదారులకు ఇవ్వాలని ఆయన కోరారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నాయకులు ముత్యాల గురునాథం మాట్లాడుతూ ఇసుక సామాన్యుడికి దొరకడం లేదని కాని తెలుగుదేశం పార్టీ నాయకులు మాత్రం బ్లాక్ మార్కెట్లో ఇష్టానుసారంగా అమ్ముతున్నారన్నారు. రాత్రి తెల్లవారులు పెన్నా నది నుంచి అక్రమంగా ఇసుకను కొల్లగొడుతున్నారని, సామాన్య జనానికి మాత్రం ఇసుక అందుబాటు కావడం లేదన్నారు. ఆన్లైన్ బుకింగ్ అర్ధరాత్రి సామాన్య ప్రజలకి ఆన్లైన్ బుకింగ్ అందుబాటు కావడం లేదన్నారు. ఈ పద్ధతిని రద్దుచేసి ప్రజలందరికీ ఉచిత ఇసుకన అందజేయాలి పెద్ద వెహికల్స్ కి డబ్బింగ్ యాడ్ నుంచి సప్లై ఇచ్చినా ట్రాక్టర్లు నేరుగా పెన్నా నదిలోకి వెళ్లి ఇసుక తెచ్చుకునే విధంగా ఏర్పాటు చేయాలన్నారు . సిఐటియు మండల కార్యదర్శి చల్లకలుసు మల్లికార్జున మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేశంలో వ్యవసాయ రంగం కుంటుపడిన తర్వాత వారందరూ భవన నిర్మాణ కార్మికులుగా మారుతున్నారు. భవనిర్మాణ కార్మికులను ఆదుకొని వారికి ఇసుక అందుబాటులో వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వారి సంక్షేమ నిధి నుండి ఇప్పటివరకు వాడికి రావాల్సిన వివిధ రకాల బకాయిలు వెంటనే చెల్లించి వారందరిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పోతంశెట్టి శ్రీనివాసులు, విశ్వా మునిస్వామి, గరికపాటి సురేష్, షేక్ జానీ బాషా, జానకి రామయ్య, షేక్ మునీర్ అహ్మద్, బాలు కోటయ్య షేక్ ఖాదర్ బాషా, దత్త శ్రీ కోటయ్య, ఒంటేరు ప్రభాకర్, కందికట్టు వెంకటరమణయ్య, శేషయ్య, ఇందురుపల్లి రమణయ్య మరియు సిఐటియు, సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు విబిఆర్ విద్యార్థులు

విశాలాంధ్ర- ముత్తుకూరు: రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండల కేంద్రంలోని విబిఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రమేష్ శుక్రవారం తెలిపారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించబోయే సేపక్ తక్ర, కరాటే, ఎయిర్ గన్ షూటింగ్ పోటీలకు విబిఆర్ నుంచి 13 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ముత్తుకూరు విబిఆర్ స్కూల్ 13 మంది విద్యార్థులు అండర్ -14 సెపక్ తక్రా, కరాటే విభాగంలో షేక్ రిజ్వాన్, అబ్దుల్ సమీర్, అండర్ -17 భాగంలో కె.మోనిష్ , సమీర్, రిజ్వానా, మీనాక్షి, అద్వైత్, అండర్-19 సెపక్ తక్ర, కరాటే, గన్‌షూట్ , విభాగంలో రాఘవ, గౌరవ్ మిశ్రా, వివేక్ మిశ్రా, విక్రిత్, యశ్వంత్, జ్ఞానశ్రీ ఎంపికయ్యారు. వీరిని విబిఆర్ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, వైస్ చైర్మన్ వి.శైలజ రెడ్డి, ప్రిన్సిపాల్ రమేష్, ఏవో. రాము, పిఈటీ ప్రకాష్ అభినందించారు.

లీడ్ క్యాప్ చైర్మన్‌ను కలిసిన ఎస్సీ సెల్ నాయకులు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: ఆంధ్రప్రదేశ్ లిడ్ క్యాప్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన పిల్లి మాణిక్యరావుని విజయవాడలోని లిడ్ క్యాప్ క్యాంపు కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కందుకూరు నియోజక వర్గం క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి, నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, వలేటివారిపాలెం మండల తెలుగు యువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో తనిష్క్ జ్యువెలరీ షోరూం ప్రారంభం

ఆకట్టుకున్న వివిధ రకాల కలెక్షన్స్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగరం మినీ బైపాస్ రోడ్ అన్నమయ్య సర్కిల్ సమీపంలో శుక్రవారం టాటా గ్రూప్ నకు చెందిన తనిష్క్ జువెలరీ షోరూం ప్రారంభించారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మన్రెడ్డి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొని షోరూం ప్రారంభించారు. ఈ సందర్భంగా టైటాన్ కంపెనీ లిమిటెడ్ జ్యువెలరీ డివిజన్ అసోసియేటెడ్ వైస్ ప్రెసిడెంట్ శరత్ ఆర్ మాట్లాడుతూ ప్రతి ఆభరణాల కొనుగోలుపై ఉచిత గోల్డ్ కాయిన్ పొందవచ్చు అని, ఈ ఆఫర్ ఆరో తేదీ వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. బంగారం అద్భుతమైన వజ్రాలు కుందన్ మరియు పోల్కిలో ఐకానిక్ తనిష్క్ డిజైన్లు ఇక్కడ లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అర్ధ, రివ ఎక్స్ తరుణ్ కలెక్షన్, రావా ఫిల్మ్ చందన్ ఎనామిల్ వర్క్ వంటి ఇష్టమైన స్వర్ణకారుల టెక్నిక్ తో పాటు నూతన వధువుల కోసం కలర్ స్టోన్స్ తో చేసిన ఆభరణాలు ఆకట్టుకుంటున్నాయి. దసరా సందర్భంగా మహిళలు షోరూమ్ కు తరలివచ్చారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులైన టైటాన్ కంపెనీ రీజినల్ బిజినెస్ మేనేజర్ వాసుదేవరావు. ఏబీఎం. పూర్ణచంద్రరావు స్టోర్ మేనేజర్ రాంబాబు . ఫ్రాన్స్ ఐజి పార్ట్నర్స్ మహీధర్ రెడ్డి. సుబ్బారెడ్డి షోరూం సిబ్బంది పాల్గొన్నారు

డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో

అండర్ 19 బాలికల కబడ్డీ శిక్షణ నిర్వహణ

విశాలాంధ్ర-కావలి : 68వ రాష్ట్ర బాలికల కబడ్డీ అండర్ 19 టీం నెల్లూరు జిల్లా టీం డి.బిఎస్. ఇంజనీరింగ్ కళాశాలలో 30వ తేదీ నుంచి 4 వ తేదీ వరకు క్యాంపు నిర్వహించడం జరిగింది. రాష్ట్రస్థాయి పోటీలకు కేశవరావుపేట శ్రీకాకుళంలో 6, 7, 8, తేదీల్లో నిర్వహి ప్తారు. ఈ కోచింగ్ క్యాంపు నిర్వహణకై డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరీ దామి శెట్టి సురేష్ బాబు, కరెస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. టీ.వి రావు వసతి, భోజనం వారికి సమకూర్చినందుకు నెల్లూరు జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ 19 సెక్రెటరీ డి. శ్రీరేష్ ఫిజికల్ డైరెక్టర్ కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కబడి కోచింగ్ క్యాంపు నిర్వహించిన డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ తరఫున కబడ్డీ కోచ్ అయినటువంటి కే. కోటయ్య ఈ కోచింగ్ క్యాంపుకు సహకారాలు అందించిన దామోదర్ రెడ్డి మరియు డి.బి.ఎస్ ఇంజనీర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దాసరి శివసాగర్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో పాల్గొని జాతీయస్థాయిలో రాణిస్తారని కోరుకుంటూ జాతీయస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు సన్మాన కార్యక్రమం ఇదే కళాశాలలో జరుపుతామని కళాశాల యాజమాన్యం తెలియజేశారు.

కలువాయిలో ప్రత్యేక విద్యుత్ అదాలత్

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలకేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ప్రజలందరూ తమ విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులకు అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి వి. శ్రీనివాస్, ఆంజనేయ మూర్తి, అదాలత్ ఆర్థిక సభ్యులు రామోహన్ రావు,విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

ప్లే స్కూల్ ప్రారంభించిన మలిశెట్టి విజయలక్ష్మి

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణ 34 వార్డులోని నలంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ప్లే స్కూల్ ఓపెనింగ్ దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభోత్సవంలో పాల్గొన్న 34వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి విజయలక్ష్మి వార్డ్ అధ్యక్షులు సూరిశెట్టి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు సుందర్ శ్రీనివాస్ పట్నం శివ మరియు వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు

ఎంపీడీవోని కలిసిన ఏపిఏఎల్వి

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: ఎంపీడీవో రత్న జ్యోతి శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. ఆమెను ఏపిఏ ఎల్ వి సుజాత మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకేను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ విజయ్ కుమార్, టిఏలు బ్రహ్మ నాయుడు, వీరయ్య, హరి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలక్ష్మీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పెంచలకోన క్షేత్రం నందు దసరా శరన్నవరాత్రి మహోత్సవ సందర్భంగా ఉదయం మూలమూర్తి అమ్మవారికి వస్త్ర సమర్పణ మరియు పుష్పాలం కరణ ఉ 10 గం. లకు స్నపన తిరుమంజనం సాయంత్రం 6.00 గం.లకు మూలమూర్తి అమ్మవారికి పూలంగి సేవ సామూహిక కుంకుమార్చన మరియు ఆదిలక్ష్మి అలంకారములో ఆలయ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో వైభవంగా నిర్వహించడమైనది. భక్తులు నేత్రానందంగా దర్శించు కున్నారు. ఆలయ ఉపకమీషనర్ మరియు కార్యానిర్వాక అధికారి పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డిభక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుం డా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా,అన్నదానం మొదలగు కార్యక్రమాలు పర్యవేక్షించారు

డిప్యూటీ తాసిల్దార్‌కు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-విడవలూరు: గత ఐదు సంవత్సరాలు నుండి విడవలూరు మండల డిప్యూటీ తాసిల్దార్ పనిచేసిన భాను ప్రకాష్ ను తాసిల్దారు ఆర్ఐ విఆర్ఓలో సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ డిప్యూటీ తాసిల్దార్ భాను ప్రకాష్ బదిలీపై వెల్లడం చాలా బాధగా ఉందని ఆయన అన్నారు. అందరికీ అందుబాటులో ఉండి ప్రజలకు మరింత సేవలు చేశారని ఆయన కొనియాడారు. అదేవిధంగా కొంతమంది రాజకీయ నాయకుల కూడా భాను ప్రకాష్ గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ ఆర్ లో వీఆర్వోలు కాకి భాస్కర్ చింతల వెంకటేశ్వర్లు నలుబోతు శ్రీనివాసులు నరసయ్య సుబ్బయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.